ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

- పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

కొండూరులోని ప్రభుత్వ పాఠశాలను పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

పెంట్లవెల్లి, కొల్లాపూర్ రూరల్ మే19 : ప్రభుత్వ పాఠశాలల ను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం మండలంలోని కొండూరు, సింగోటం ప్రభుత్వ పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను మోడల్‌స్కూల్‌లా మార్చి నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్య నందించేందుకు ప్రభు త్వం కృషి చేస్తున్నదన్నారు. బీఆర్ఎస్ ప్రభు త్వం మన ఊరు-మన బడి కింద నిర్మించి న తరగతి గదులను పరిశీలించి మెచ్చుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులను కల్పించి విద్యార్థులు గురుకులాల మా దిరిగా సీట్ల కోసం ఎగబడేలా తీర్చిదిద్దుతామన్నారు. మంత్రి వెంట రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ, మండల నాయకులు నర్సింహ, గోపాల్‌నాయుడు, హనుమంత్ నాయక్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

ఊర్కొండ, మే19 : మండలంలోని ఊర్కొండపేట,రేవల్లి గ్రామాల్లో పలువురు రాజకీయ నాయకులు మృతి చెందిన కుటుంబాలకు అదివారం ఆర్థికసాయం అందజేశారు. ఊర్కొండపేటకు చెందిన ముర్తుజా (మున్నాబాయ్) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జకినాలపల్లి కాంగ్రెస్ నాయకులు తలసాని అనీల్‌రెడ్డి రూ.5వేలు, ఊర్కొండపేట మాజీ సర్పంచి అనిత నాగోజీ రూ.5వేలు, రవి గౌడ్ రూ.2వేలు, బీ జేపీ జిల్లా నాయకుడు ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి రూ.5వేలు, కుటుంబ సభ్యులకు అందజేశా రు. వారితో పాటు రేవల్లిలో వడ్డె శ్రీరాము లు అనారోగ్యంతో అదివారం మృతి చెం దాడు. విషయం తెలుసుకున్న జెడ్పీచైర్మన్ శాంతకుమారి బాధిత కుటుంబానికి రూ.5 వేలు, బీఆర్ఎస్ మాజీ సర్పంచి సునిత రూ.2వేలు అందజేశారు. కార్యక్రమంలో పార్టీల నాయకులు పాల్గొన్నారు..

టీస్టాల్‌ను ఢీ కొట్టిన కారు..

- తప్పిన పెనుప్రమాదం..

టీ స్టాల్‌ను ఢీ కొట్టిన వాహనం

వెల్దండ, మే 19 : మండల కేంద్రంలోని రహదారిపై అంబేద్కర్ చౌరస్తాలో టీస్టాల్‌ను కారు అదుపుతప్పి ఢీకొన్న ఘ టన చోటు చేసుకున్నది. ప్రత్యక్ష సాక్షుల కథ నం ప్రకారం ఆదివారం హైదరాబాద్ వైపు నుంచి కల్వకుర్తి వైపు వస్తున్న వాహనం ముందు మరో వాహనాన్ని తప్పించబోయి అక్కడే ఉన్న టీస్టాల్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో ఓవ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. యజమానితోపాటు వాహనంలో ఉన్న వ్యక్తులు ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.60 of 2023
Between
SHRIRAM RAGHAVENDRA CHITS Br.Mahabubnagar. ... Disputant
And
J. Jangi Reddy and others ...Opponents
To
NOTICE
1. J. Jangi Reddy S/o Jakka Sukma Reddy, aged 40 years, Occ: Hotel Business, R/o H.No.17-172, Srinagar Colony, Nagarkurnool Town & Dist., Cell No.9490672956.
2. Smt. Buchammagari Damayanthi D/o B.Prathap Reddy, W/o J. Raju Kumar Reddy, aged 36 years, Occ: Jr. Asst. O/o Sub Jail, Nagarkurnool, R/o H.No.3/9, D. Amravai Vg. Maldakal Mdl, Nagar kurnool Dist. Cell No.9848508368.
3. Amireddy Krishna Reddy S/o A.Bachi Reddy, aged 52 years, Occ: Teacher at ZP High School, Medipoor Vg. Nagarkurnool Mdl. & Dist. R/o H.No.2-4, Karvanga Vg, Telkapally Mdl., Nagarkurnool Dist. Cell No. 9989921105.
4. Allam Bala Sagar S/o Kishtanna, aged 45 years, Occ: Teacher at ZP High School, Gangaram Vg. Bijinapally Mdl, R/o H.No.17-208/b, srinagar Colony, Nagarkurnool Town & Dist, Cell No.9505729581.
5. K. Ramakrishna Reddy S/o Rukma Reddy, aged 30 years, Occ: Real Estate Business, R/o H.No.1-72, Narsaipally Vg., Nagarkurnool Mdl., & Dist. Cell No.9853112289. ...Opponents/Respondent No. 1 to 5
DISPUTANT CLAM AMOUNT OF Rs.23,18,300/-
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 25-05-2024 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలు ప్రారంభం

పాన్‌గల్, మే 19: మండలంలోని మాందాపూర్‌లో వీరభద్రస్వామి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలను ఆదివారం ఎక్సైజ్‌శాఖ, పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. ముందుగా వీరభద్రస్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ గ్రామస్తులందరూ సమష్టిగా వీరభద్రుడి ఉత్సవాలు నిర్వహించుకోవడం ఆనందదాయకమన్నారు. స్వామి ఆశీస్సులతో ఈప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలు, పాడిపంటలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా మాజీసర్పంచ్ జయరాములుసాగర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు తాగునీటి సమస్యను మంత్రి జూపల్లి దృష్టికి తీసుకెళ్లారు. ఈపోటీల్లో నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరుకు చెందిన టీసీఆర్ అభిలాశ్‌రెడ్డి వృషభరాజులు జత మొదటిస్థానంలో నిలిచాయి. విజేతగా నిలిచిన ఎడ్ల యజమానికి రూ.60వేల నగదు బహుమతిని నిర్వాహకులు అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714-All
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

అసాంఘిక కార్యక్రమాలకు అడ్డా..

- నిరుపయోగంగా అధికారుల క్వార్టర్స్
- మద్యం బాటిళ్లు వేస్తున్న మందు బాబులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

బిజినేపల్లి, మే 19: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమీపంలో నిరుపయోగంగా ఉన్న క్వార్టర్స్ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయి. అధికారులు ప్రజలకు చేరువలో ఉండాలనే ఉద్దేశ్యంతో ఇరవై ఏండ్ల కిందట అప్పటి ప్రభుత్వం తాసీల్దార్, ప్ర జా పరిషత్ కార్యాలయం సముదాయం పక్క నే ఆరు క్వార్టర్స్‌ను నిర్మించిగా అపట్లో ఇక్కడ పనిచేసే అధికారులు ఈ క్వార్టర్స్‌లోనే నివాసం ఉండేవారు. కాలక్రమేనా అధికారులు వాటిల్లో ఉండకుండా జిల్లా , నియోజకవర్గ కేంద్రలో నివాసం ఉంటూ కార్యాలయాలకు రాక పోకలు సాగిస్తుండడంతో నిరుపయోగంగా మారాయి. దీంతో ఆకతాయిలు వాటిని మద్యం సేవించడం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా చేరుకోవడంతో తాసీల్దార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలకు వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. పక్కనే ఉన్న క్వార్టర్స్ నిరుపయోగంగా, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారినా ఏ ఒక్క అధికారి పట్టించుకోవడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిరుపయోగంగా ఉన్న క్వార్టర్స్‌ను వినియోగంలోకి తెచ్చి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బిజినేపల్లిలో నిరుప యోగంగా ఉన్న క్వార్టర్స్

ఆర్ఎస్‌పీ లక్ష మెజార్టీతో గెలుస్తారు

కొల్లాపూర్ రూరల్, మే 19: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ లక్ష మెజార్టీతో గెలుస్తారని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకుడు డి.కుమార్ మాదిగ అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దళితులకు, పేదలకు న్యాయం జరగాలంటే ఆర్ ఎస్‌పీతోనే సాధ్యమని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ప్రజలు భావించినట్లు ఆయన తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తెలంగాణ ప్రజల సంక్షేమం గురించి ఆలోచించవన్నారు. తక్కువ కాలంలోనే కాంగ్రెస్‌కు కాలం చెల్లిందన్నారు. ఆర్ఎస్‌పీ గెలుపుతో తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు ఆకాంక్ష నెరవేరుతుందన్నారు.

సుందరయ్య ఆశయాలను కొనసాగిస్తాం

- సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు

నాగర్‌కర్నూల్, మే 19: సాయుధ రైతాంగ పోరాట ఉద్యమ సారథి పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సుందరయ్య కమ్యూనిస్టు నాయకుడే కాకుడా సామాజిక ఉద్యమాల రథసారథి అని, కుల వివక్షత, దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించిన మహోన్నతుడన్నారు. సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్రపోషించి 10లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచడంలో కీలకపాత్ర పోషించారన్నారు. సామాజిక ప్రజాపోరాటాలను ఉధృతం చేసినప్పుడే సుందరయ్యకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందికొండ గీత, మండల కార్యదర్శి అశోక్, నాయకులు రామయ్య, సత్యనారాయణ, నర్సింహ, రహీం, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లో సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పుచ్చలపల్లి స్ఫూర్తితో ప్రజా పోరాటాలు

అచ్చంపేటరూరల్, మే 19: పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎల్.దేశ్యానాయక్ అన్నారు. మండలంలోని సింగారంలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేశ్యానాయక్ హాజరై మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం చివరి దాకా కమ్యూనిస్టుగా కొనసాగిన ఆయన ఆస్తిని పార్టీ, ప్రజలకు అంకితం చేసిన గొప్పవ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎస్.మల్లేశ్, మాజీ సర్పంచ్ చంద్రునాయక్, నాయకులు చిన్న అంజనయ్య, పార్వతయ్య, శ్రీను, చంద్రయ్య, చిన్నయ్య పాల్గొన్నారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, మే19 : మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ సమీపంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ మాట్లాడుతూ సుందరయ్య నిరుపేదల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడన్నారు. కార్యక్రమంలో నాయకులు హనుమంతు, ఎల్లగౌడ్, తిమ్మస్వామి, బాలస్వామి, లక్ష్మయ్య, శివలీల, చిట్టెమ్మ పాల్గొన్నారు.

సింగారంలో సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

పెంట్లవెల్లిలో పుచ్చలపల్లి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థి ఎంపిక

అచ్చంపేటరూరల్, మే 19: పట్టణంలోని ఎంఎస్ఎన్ ఎక్స్‌లెంట్ గ్రామర్ స్కూల్ విద్యార్థి ఆర్. రామకృష్ణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ సీఎం రెడ్డి ప్రకటనలో తెలిపారు. కల్వకుర్తి పట్టణ శివారులోని సీబీఎం కళాశాలలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో రామకృష్ణ అడర్ 10 విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో మొదటిస్థానంలో నిలిచి రాష్ట్రా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పొర్కొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థి రామకృష్ణను పాఠశాల చైర్మన్, కరస్పాండెంట్ మన్సూర్ ఖాన్, పీఈటీ సైదులు, రాజేందర్, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థిని అభినందిస్తున్న చైర్మన్,ఉపాధ్యాయులు

బాధిత రైతులను ఆదుకోవాలి

కొల్లాపూర్ రూరల్, మే 19: జాతీయ రహదారి 167కేలో భూములు కోల్పోతున్న రై తులను ఆదుకోవాలని రైతు రామరాజుయాదవ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సిం గోటం చౌరస్తా సమీపంలో జాతీయ రహదా రి కోసం కేవలం కుడివైపు ఉన్న రైతుల భూ ములే ఎక్కువ తీసుకుంటున్నారన్నారు. రోడ్డు కు ఒకవైపు కాకుండా రెండు వైపులా భూము లు తీసుకునేలా రీసర్వే చేయాలని ఆయన డి మాండ్ చేశారు. భూములు కోల్పోతున్న రైతులకు బహిరంగ మార్కెట్ అనుగుణం గా నష్టపరిహారం చెల్లించాలన్నారు. లేదా ప్రభుత్వం భూములను వేలం వేస్తున్నట్లు తమ భూములను కూడా వేలం వేసి ధర నిర్ణయించాలన్నా రు. అభివృద్ధికి భూములను ఇవ్వడంలో అభ్యంతరం లేదని కానీ పరిహారం అందించాలని కోరారు.

నేటి నుంచి ఉచిత కంటి వైద్యశిబిరం

వంగూరు, మే 19 : మండలంలోని డిండిచింతపల్లి గ్రామంలో నేటి నుంచి ఈ నెల 28 వరకు ఉచితకంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు హనుమంత్‌రెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. గ్రామానికి చెందిన ఇందుర్తి కుటుంబం, శంకర నేత్రాలయ కంటి దవాఖాన చెన్నై వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే శిబిరంలో నిత్యం 150 మందికి కంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. శస్త్ర చికిత్స అవసరమున్న వారికి రెండురోజుల పాటు ఇక్కడే నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

6 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

- డీసీఎం వ్యాన్ స్వాధీనం
- ఇద్దరిపై కేసు నమోదు

ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్న బెల్లం, డీసీఎం వ్యాన్

లింగాల, మే 19: డీసీఎంలో అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లాన్ని పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసిన ఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకున్నది. తెల్కపల్లి ఎక్సైజ్ ఎస్సై జనార్ధన్ కథనం మేరకు టాస్క్ ఫోర్స్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రదీప్‌రావు ఆధ్వర్యంలో మండలంలోని శాయిన్‌పేట గ్రామంలో గస్తీ నిర్వహిస్తుండగా జీలుగుపల్లి గ్రామానికి చెందిన జూలురి ప్రసాద్,శాయిన్‌పేటకు చెందిన పిట్టల వెంకటస్వామి డీసీఎం వ్యాన్‌లో 6 క్వింటాళ్ల 270కిలోలు (209 బస్తాలు) నల్లబెల్లం , 50కిలోల స్పటిక తరలిస్తూ పట్టుబడ్డారన్నారు. బెల్లంతో పాటు డీసీఎం వ్యాన్‌ను స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అలాగే సారా బట్టీలపై దాడులు నిర్వహించి 10లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దాడుల్లో సీఐ బాలరాజు, ఎస్సై రమణయ్య, సిబ్బంది అరుణ్, యాదగిరి, కృష్ణ, శంకర్, ముజాఫర్ పాల్గొన్నారు.

జోగుళాంబను దర్శించుకున్న ప్రముఖులు

అలంపూర్, మే 19: పట్టణంలోని జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఆదివారం రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్(మల్టీ జోన్-1) రాజేందర్‌సింగ్,(మల్టీ జోన్-2) డైరెక్టర్ యాదగిరి దర్శించుకున్నారు. వారికి ఆలయ ఈవో పురేందర్‌కుమార్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఉభయ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం అర్చకులు శేషవస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారితోపాటు ప్రిన్సిపాల్ పిండి కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.

జిల్లాలో.. 5.9 మి.మీ.వర్షపాతం

నాగర్‌కర్నూల్, మే 19: నాగర్‌కర్నూల్ జిల్లాలో శనివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు 5.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు ఆదవారం ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో 2.2 మిలీ మీటర్లు, తాడూరు మండలంలో 15.0, ఊర్కొండ 21.0, వెల్దండ 12.4, కల్వకుర్తి 2.8 మి.మీ, అమ్రాబాద్ 38.2, పదర మండలంలో 26.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. ఈ వ ర్షం తో ఆయా మండలాల్లో రైతులు దుక్కులు దున్నుతున్నారు.

పశువులు, గొర్రెల ప్రవేశం నిషేధం

అమ్రాబాద్, మే 19: నల్లమల అటవీ ప్రాంతంలోకి పశువులు, గొర్రెలు, మేకల ప్రవేశాన్ని నిషేధించినట్లు మన్ననూర్ గ్రామ అటవీశాఖ క్షేత్రాధికారి రవికుమార్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. అటవీ జంతువులకు కాళ్ల వైరస్ వ్యాపిస్తున్నందునా ఈ సంవత్సరం కాపరులు పశువు లు, గొర్రెలను మేత కోసం అడవిలోకి తీసుకు రావొద్దన్నారు. అడవి జం తువుల సంరక్షణకు ప్రతిఒక్కరూ బాధ్యత వహించాలని కోరారు.

24న విత్తన మేళా

బిజినేపల్లి, మే 19: మండలంలోని పాలెంలోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కేంద్రంలో ఈనెల 24వ తేదీన విత్తన మేళా నిర్వహిస్తున్నట్లు ఏడీఆర్ మల్లారెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. వానకాలం సమీపిస్తున్న సందర్భంగా మేళాలో రైతులు పండించే అన్ని రకాల పంటలకు సంబంధించిన విత్తనాలను ప్రదర్శించడంతో పాటు వాటి గురించి రైతులకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. విత్తన మేళాను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చారకొండ, మే 19 : మండల కేంద్రంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2002-03 బ్యాచ్‌కు చెందిన పదోతరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులను శాలువ, పూలమాలతో సన్మానించారు. చాలా ఏండ్ల తర్వాత అందరూ కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పూర్వవిద్యార్థులు చెప్పారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లో..

నాగర్‌కర్నూల్, మే 19: జిల్లా కేంద్రంలో జాతీయ ఉన్నత పాఠశాలకు చెందిన 1989-90 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం పట్టణంలోని మైత్రి ఫంక్షన్‌హాల్‌లో సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అలనాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. ముందుగా మృతి చెందిన తోటి మిత్రులకు నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరికి రూ. లక్ష చొప్పున నగదు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు ప్రభాకర్, రవికుమార్, సురేందర్, పరమేశ్వర్, రమేశ్‌గౌడ్, సత్యం, సురేశ్, నూర్ మహ్మద్, హమీద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేటటౌన్, మే 19: పట్టణంలోని ఎస్ఏవీ గుప్తా ఉన్నత పాఠశాలకు చెందిన 1997-1998 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం లోటస్ ఫంక్షన్ హాల్‌లో సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్య నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకొని ఆడిపాడి ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో గురువులు సూరిశెట్టి విజయ్ కుమార్, జానకి, సూరిశెట్టి గణేశ్, సంధ్యారాణి, పి.వి.శర్మ, పాండురంగం, వేణుగోపాల్, వెంకటయ్య, నాగరాజు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చారకొండలో ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు



నాగర్‌కర్నూల్‌లోసమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

అచ్చంపేటలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు, గురువులు